No. of Printed Pages : 4 **BTGLA-135**

# B.A. General Examination (BAG)

# Term-End Examination

# December, 2023

## BTGLA-135 : Modern Indian Language

*Duration : 3 Hours* *Maximum Marks : 100*

ముద్రించబడిన పేజీల సంఖ్య : 4 BTGLA-135

# బీ.ఏ. సాధారణ పరీక్ష

# టెర్మ్-ముగింపు పరీక్ష

# డిసెంబర్., 2023

## BTGLA-135 : ఆధునిక భారతీయ భాష

*సమయం : 3 గంటలు* *గరిష్ఠ మార్కులు : 100*

---

*గమనిక :* అన్ని ప్రశ్నలకు సమాధానం రాయండి.

---

**1.** కింది వాక్యాల్లో ఏది తప్పు , ఏది ఒప్పో గుర్తించుము 10x1=10

(a) మానవ సమాజాలన్నింటికీ ప్రత్యేక భాష ఉంటుంది .

(b) సాంప్రదాయక వ్యాకరణాల్లో సంధిని వివరంగా విశదీకరించారు

(c) సామాజిక అవసరాలు కారణంగా అర్థాలలో కూడా మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటాయి.

(d) భాషా వ్యవహారం వాక్యాల్లో జరుగుతుంది

(e) రచనా పద్ధతినే శైలి అంటారు

(f) దస్తావేజుల రచనకు ఒక నిర్మాణం ఉండదు.

(g) సంతల్లో వార్తల వినిమయం జరుగుతూ ఉండేది.

(h) సంఘటనలో విశేషం, కొత్తదనం ఉంటే వార్త.

(i) అనువాదానికి మూలం ఉండదు.

(j) అంతర్జాలంలో తెలుగు చదివే పాఠకుల సంఖ్య పెరిగింది.

**2.** కింది ఖాళీలను పూరించండి

10x1=10

(a) భారతదేశంలో లిపులకు వస్తువులకు ----లేదు

(b) ఉచ్ఛారణలో తక్కువ కాలం ఉచ్ఛరించే దానిని ----అంటారు

(c) అర్థ గౌరవానికి ఉదాహరణ---

(d) ఒకరు అన్న మాటలను ఇంకొకరికి చెప్పే పద్ధతిని ---అంటారు

(e) మనసుకు ఉల్లాసాన్ని, సంతోషాన్ని , ఉత్సాహాన్ని కలిగించే శైలిని ---అంటారు

(f) చెల్లించిన ధరకు మారుగా ఆస్థి మీద ఒకరికి ఉన్న హక్కును, మరొకరికి బదలాయించడాన్ని ----అంటారు.

(g) రాతి పలకల పైన, రాతి స్తంభాల పైన , రాజకీయ ప్రకటనలు ---కాలంలో రాయించేవారు.

(h) ఒక్కొక్క పదానికి సందర్భాన్ని బట్టి వేర్వేరు అర్థాలు ఏర్పడితే వాటిని ---అంటారు.

(i) సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ సంస్థ (CDAC) రూపొందించిన టైపింగ్ సాఫ్ట్‌వేర్ ---

(j) ముంబయి ప్రెసిడెన్సీలో దళితుల కోసం 1851లో ప్రత్యేక పాఠశాలను ప్రారంభించిన వారు ---

3. కింది సంధి రూపాలను విడదీసి, సూత్రం పేరు రాయండి 5x2=10

(a) మనోగతి

(b) దనౌషధి

(c) పితృణం

(d) రామాలయం

(e) దేవేంద్రుడు

4. కింది పదాలను వివరించండి 5x2=10

(a) అర్థపరివర్తనం

(b) అనుకరణ వాక్యాలు

(c) కౌలు పట్టా

(d) కథ (Tale)

(e) కథా నిలయం

5. కింది ప్రశ్నలలో నాలుగింటిని ఎన్నుకొని ఒక్కొక్క దానికి 200 పదాలు తగ్గకుండా సమాధానం రాయండి 4x5=20

(a) కథానిక పుట్టుపూర్వోత్తరాలను రాయండి.

(b) నవలలోని ముఖ్యాంశాలను వివరించండి.

(c) క్రియలేని వాక్యాలను సంక్షిప్తంగా వివరించండి.

(d) స్థిరాస్తి విక్రయ నమూనా గురించి రాయండి

(e) సంపాదకీయ లక్షణాలను గురించి తెలుపుము

(f) తెలుగు పుస్తకాలను దిగుమతి చేసుకునే వెబ్‌సైట్లను పరిచయం చేయండి

(g) దళిత సాహిత్యోద్యమ నేపథ్యాన్ని తెలుపుము.

6. కింది ప్రశ్నలలో ఐదింటిని ఎన్నుకొని ఒక్కొక్క దానికి 300 పదాలు తగ్గకుండా సమాధానం రాయండి . 5x7=35

(a) తెలుగులో గల వాక్య నిర్మాణాన్ని గురించి రాయండి.

(b) దస్తావేజుల రచనను గురించి వివరించండి

(c) లేఖలోని ముఖ్య భాగాలను తెలిపి, వివరించండి

(d) తలకిందులు పిరమిడ్ పద్ధతిని వివరించండి

(e) తెలుగు పరిశోధన గ్రంధాలు లభించే వెబ్‌సైట్లను గురించి రాయండి.

(f) స్త్రీవాద సాహిత్యోద్యమాన్ని గురించి రాయండి

(g) నాటిక-ఏకాంకిలను గురించి రాయండి

7. కింది ఆంగ్ల గద్య భాగాన్ని తెలుగు భాషలోకి అనువదించండి 5

Peacocks are very fine birds. They have green, blue feathers. Peacocks spread their tails. The tails are now broad and look like fans. Peacocks are very proud of their beauty. Peacocks are beautiful, but crones are not beautiful. One day some peacocks dropped some of their beautiful feathers on the ground. A crow came that way and saw them. He picked them up and pushed them into his own tail. "Now I am a peacock", he said, "I will not live with the ugly crows. The peacocks will welcome me and I will be their friend."